ఎమ్మెల్సీ కవితకు ఘనస్వాగతం

ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలుకుతున్న జుబేర్‌పాషా, రాజేశ్వర్‌రావు

ములుగు, మార్చి 22: ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్ పాషా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల శ్రేణులు ఘనస్వాగతం పలికారు. శనివారం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో వంటి మామిడి వద్ద ఆమె కాన్వాయ్‌ని ఆపి పుష్ప గుచ్ఛం అందజేసి జుబేర్‌పాషాతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికారు.

ప్రజ్ఞాపూర్‌లో ...

గజ్వేల్, మార్చి 22: కొమురవెల్లి దేవాలయానికి వెళ్తున్న ఎమ్మెల్సీ కవితకు ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో గ్రీన్ ఇండియా చాలెంజ్ జిల్లా కన్వీనర్ రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో జాగృతి నాయకులు స్వాగతం పలికారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో సన్మానించారు.

ఫలించిన ఎమ్మెల్యే పల్లా ప్రయత్నం

నెరవేరనున్న రెండు గ్రామాల చిరకాల స్వప్నం

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, మార్చి 22: దశాబ్దాలుగా రెండు గ్రామాల ప్రజల చిరకాల స్వప్నం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ, చొరవతో ఫలించింది. మద్దూరు మండలంలోని అర్జునపట్ల, కమలాయపల్లి గ్రామాలను మద్దూరు నుంచి చేర్యాల మండలంలోకి విలీనం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి అనుగుణంగా రెవెన్యూపరంగా రెండు గ్రామాలను మద్దూరు నుంచి చేర్యాల మండలానికి బదిలీ అయినప్పటికీ పంచాయతీరాజ్ విభాగం ఇంకా మద్దూరులో కొనసాగుతుండడంతో పాలనా పరమైన సమస్యలు ఒవైపు ప్రజలు, అధికారులకు ఏర్పడుతున్నాయి. రెండు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనవరి 30న కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసి సమస్యను వివరించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దృష్టికి సమస్యను తీసుకుపోవడంతో పాటు లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడుతామని హామీనిచ్చింది. ఈనెల 24న అసెంబ్లీలో సమస్య చర్చకు రానుండడంతో పాటు బిల్లు సైతం ప్రవేశపెట్టడం, ఆమోదించడం జరగనున్నది. ఎట్టకేలకు రెండుగ్రామాల ప్రజల ఎదురుచూపులకు ఎమ్మెల్యే కృషితో పరిష్కారం కానున్నది.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

హుస్నాబాద్‌టౌన్, మార్చి 22: టీఆర్ఎస్ హుస్నాబాద్ పట్టణ నాయకుడు చిత్తారి శ్రీనివాస్ కూతురు వివాహం శనివారం జరిగింది. ఈ వివాహానికి మాజీఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్రకార్యదర్శి కర్ర శ్రీహరి, మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ రాజిరెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీలు వెంకట్, మాలోత్ లక్ష్మీబీలునాయక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, నాయకులు రామకృష్ణ, నవీన్‌రావు పాల్గొన్నారు.

క్షతగాత్రుడికి మాజీ ఎమ్మెల్యే రసమయి పరామర్శ

సురేందర్‌రెడ్డిని పరామర్శిస్తున్న రసమయి

బెజ్జంకి, మార్చి 22: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన ఎల్కంటి సురేందర్‌రెడ్డి ద్విచక్ర వాహనంపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి గాయాలపాలయ్యాడు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం అతడిని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, నియకులు లింగాల లక్ష్మణ్, దేవయ్య, లింగారెడ్డి, అంజయ్య, శేఖర్‌బాబు ఉన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతాం

నీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న రాండ్డి, నాయకులు

తొగుట, మార్చి 22: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకుసాగుతామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాండ్డి పేర్కొన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మండలంలోని వెంకట్రావుపేటలో సీసీ రోడ్డు పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మాజీ ఎంపీటీసీ నరసింహులు, మత్స్యశాఖ చైర్మన్ నరేశ్, కనకయ్య, సత్తయ్య, యాదయ్యను సన్మానించారు. నాయకులు పెంటోజీ, పెంటయ్య, స్వామిగౌడ్, వెంకటయ్య, సత్యనారాయణ, రాజేశ్, శివయ్య, కొమురయ్య, రాములు, పరశురాములు, రవి, శివలింగం, మహ్మద్ జహంగీర్, లక్ష్మణ్, సందీప్, గణేశ్, నర్సింహులు, స్వామి, శ్రీకాంత్, భాస్కర్, అర్జున్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

రాయపోల్, మార్చి 22: సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరంలాంటిదని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు హనుమాండ్ల రాజిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన స్వరూపకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల ప్రకారం సీఎంఆర్ఎఫ్ పథకం కింద మంజూరైన రూ.10,500 చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరూప ఇటీవల అనారోగ్యానికి గురైందని, సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కును అందించామన్నారు. కార్యక్రమంలో నాయకులు మదాసు మురళి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల వాన

మిరుదొడ్డిలో కురిసిన వడగండ్ల వాన

నారాయణరావుపేట, మార్చి 22 : నారాయణరావుపేటతో పాటు బంజేరుపల్లి, కోదండరావుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్‌లో శనివారం వడగండ్ల వర్షం కురిసింది. వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి.

మిరుదొడ్డిలో

మిరుదొడ్డి, మార్చి 22 : మండల కేంద్రంలో శనివారం రాత్రి అకాల వర్షం కురిసింది. అకాల వానతో పాటు రాళ్లు పడడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

రుద్రారంలో పిడుగుపడి ఎద్దు మృతి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మార్చి 22: పిడుగుపడి ఎద్దు మృతిచెందిన ఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండలం రుద్రారంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు శనివారం తెలిపిన వివరాల ప్రకారం.. కుమ్మరి నర్సయ్య శుక్రవారం సాయంత్రం వ్యవసాయ పొలం వద్ద రెండు ఎడ్లను చెట్టుకు కట్టేసి ఇంటికి వెళ్లాడు. రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన అకాల వర్షంలో పిడుగుపడి ఎద్దు అక్కడికక్కడే మృతిచెందింది.

కమలాయపల్లిలో...

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 22: పిడుగుపాటుకు పాడిగేదె మృతి చెందిన సంఘటన కమలాయపల్లిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యాదగిరి అనే రైతుకు చెందిన పాడిగేదెను ఎప్పటి మాదిరిగానే అతడి వ్యవసాయ బావి వద్ద కట్టేసి రాత్రి ఇంటికి వచ్చాడు. తెల్లవారుజామున వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగా పాడిగేదెపై పిడుగుపడటంతో మృతిచెందింది.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

హుస్నాబాద్‌లో పోలీసుల అదుపులో బీఆర్ఎస్వీనాయకుడు బొజ్జ హరీశ్

కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్వీ నాయకులు

అక్కన్నపేట పోలీస్ స్టేషన్‌లో పరశురాములు, బీఆర్ఎస్వీ నాయకులు

చేర్యాల: పోలీసుల అదుపులో బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు ఒగ్గు శ్రీశైలం

వర్గల్, మార్చి 22: జగదేవ్‌పూర్ మండలంలో శనివారం జరిగిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్రలో పాల్గొనేందుకు వెళ్తున్న బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు తాళ్ల స్వామిగౌడ్‌ను గౌరారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై పోరాడేవారిని గొంతు నొక్కుతుందనడానికి తన అరెస్టు ఒక నిదర్శనమన్నారు.

హుస్నాబాద్‌లో...

హుస్నాబాద్‌టౌన్, మార్చి 22: విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రిని నియమించాలని కోరుతూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి నాయకులు వెళ్ల కుండా శనివారం పోలీసులు అరెస్టు చేశారు. హుస్నాబాద్‌కు చెందిన బీఆర్ఎస్వీ నాయకుడు బొజ్జ హరీశ్‌ను ఉదయమే హుస్నాబాద్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా హరీశ్ విలేకరులతో మాట్లాడుతూ విద్యారంగానికి బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించలేదని, విద్యాశాఖకు మంత్రిని నియమించక పోవడంపై ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు పెడుతూ జైలుపాలు చేస్తున్నారని విమర్శించారు.

కొమురవెల్లిలో...

కొమురవెల్లి, మార్చి 22 : బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ అసెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు ఏర్పుల మహేశ్‌తో పాటు సార్ల నవీన్, మ్యాకల నిఖిల్‌ను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏర్పుల మహేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

దుబ్బాకలో...

దుబ్బాక, మార్చి 22: బీఆర్ఎస్వీ నాయకులను దుబ్బాకలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు ఆస రాజశేఖర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అఖిల్, లక్ష్మణ్, స్వామి, పండు, చందు, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

చేర్యాలలో...

చేర్యాల, మార్చి 22: చేర్యాల పోలీసులు బీఆర్ఎస్వీ, ఏఐఎస్ఎఫ్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను అదుపులోకి తీసుకుంటే ఎలాంటి అభ్యంతరం ఉండదుకానీ ధర్నా తదితర కార్యక్రమాలు లేని సమయంలో అదుపులోకి తీసుకోవడం ఏమిటని బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు ఒగ్గు శ్రీశైలం, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేశ్ ప్రశ్నించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎస్క్ యాసిన్, గిరిక అభినయ్ ఉన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

ధూళిమిట్ట హైస్కూల్‌లో భగీరథ పైపులైన్‌ను పరిశీలిస్తున్న ఏఈ ప్రవళిక

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 22: ధూళిమిట్టలో నెలకొన్న తాగునీటి సమ స్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ తెలిపారు. ధూళిమిట్ట హైస్కూల్‌లో 'తాగునీటికి తండ్లాట' అనే శీర్షికన 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో శనివారం ప్రచురితమైన కథనానికి మిషన్ భగీరథ అధికారులు స్పందించారు. ధూళిమిట్ట హైస్కూల్‌ను మిషన్ భగీరథ ఏఈ ప్రవళిక సందర్శించి, నీటి సమస్యపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ హైస్కూల్ ప్రాంతానికి మిషన్‌భగీరథ నీరు వెళ్లడం లేదనే విషయం వాస్తవమేనన్నారు. హైస్కూల్ ఎత్తులో ఉండడంతో భగీరథ నీరు వెళ్లడం లేదని, ప్రస్తుతానికి ప్రైమరీ స్కూల్ బోరు నుంచి హైస్కూల్‌కు నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి అధికారులతో చర్చించనున్నట్లు తెలిపారు. పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యపై కథనాన్ని ప్రచురించిన 'నమస్తే తెలంగాణ'కు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలి

ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కార్మిక సంఘం నాయకులు

చేర్యాల, మార్చి 22: అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇంటిస్థలాలు కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పథకాలు వర్తింపజేయాలని శనివారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగరి వెంకట్ మావో మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించి బకాయి బిల్లులు చెల్లించాలన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలన్నారు. నాయకులు శ్రీనివాస్, మల్లేశం, రవీందర్, ఎల్లయ్య, చంద్రయ్య, సురేశ్, బాలమణి, కనకవ్వ, లక్ష్మి, నూర్బి పాల్గొన్నారు.

ఫిషరీస్ హబ్‌కు సిద్దిపేట అనుకూలం

మాట్లాడుతున్న పిట్టల రవీందర్

సిద్దిపేట టౌన్, మార్చి 22: దేశంలోనే ఫిషరీస్ హబ్‌కు సిద్దిపేట జిల్లా అనుకూలమని తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షుడు పిట్టల రవీందర్ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మత్స్య సహకారం సంఘం జిల్లా అధ్యక్షుడు తుపాకుల బాలరంగంతో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో సమగ్ర మత్స్య అభివృద్ధి కేంద్రాలు ప్రకటించిందన్నారు. సిద్దిపేట జిల్లా మత్స్య అభివృద్ధికి అన్నివిధాలా అనుకూలమని తెలిపారు.

మూలానక్షత్ర పూజలు

లక్షపుష్పార్చనలో పాల్గొన్న భక్తులు

వర్గల్, మార్చి 22: వర్గల్ విద్యాసరస్వతీ అమ్మవారి ఆలయంలో శనివారం మూలానక్షత్ర పూజలు జరిగాయి. ఉదయం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అమ్మవారి మేలుకొల్పు, విశేష అభిషేకం, అలంకరణ, గిరిప్రదక్షిణం, చండీహోమం,లక్షపుష్పార్చన పూజలు జరిపించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

కొనసాగుతున్న వీవీఐపీ పాసుల దందా

- తాజాగా మరో పాసుపై వాట్సాప్ గ్రూపుల్లో చెక్కర్లు

వాట్సాప్ గ్రూపుల్లో చెక్కర్లు కొడుతున్న వీవీఐపీ పాసు వీడియో

చేర్యాల, మార్చి 22 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో దర్శనాలకు సంబంధించిన విషయంలో అక్రమాలు జరుగుతున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.ఈ నెల 16న ఓ వలంటీర్ వీవీఐపీ పాసును మరో వ్యక్తికి సంతకం చేసి ఇస్తున్న వీడియో శనివారం కొమురవెల్లి మండలానికి సంబంధించిన వాట్సాప్ గ్రూపుల్లో చెక్కర్లు కొట్టింది. గడిచిన రెండు వారాల క్రితం ఓ వలంటీర్ భక్తుడికి దర్శనం పాసు అందజేసి రూ.1000 ఫోన్‌పే చేయించుకున్న ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై స్థానికంగా యువకులు ఆలయ ఈవోకు అక్రమాలకు పాల్పడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. తాజాగా మరో వీవీఐపీ దర్శనానికి సంబంధించిన పాసు వీడియో వాట్సాప్‌లో చక్కర్లు కొడుతుండడంతో ఆలయ అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలని పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఆలయ ఈవో రామాంజనేయులను ఫోన్‌లో వివరణ కోరగా పాసులదందా ఏం కొనసాగడం లేదని, పాసుపై తేదీని మాత్రమే సదరు వలంటీర్ సరి చేశాడని, కావాలనే కొందరు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నట్లు తెలిపారు.

రైతులను ఆదుకోవాలి

పంటిల్లలో ఎండిపోయిన పంటలను పరిశీలిస్తున్న బీఎస్పీ నాయకులు

హుస్నాబాద్‌రూరల్, మార్చి 22: నీళ్లు లేక పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఎస్పీ హుస్నాబాద్ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పంటిల్లలో కంపాని అశోక్ అనే రైతుకు చెందిన వరి పంట ఎండిపోవడంతో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కండ్ల ముందే చేతికందే వరి పంట ఎండిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా ఎండిపోయిన పంటలను పరిశీలించేందుకు విచారణ కమిటీలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు వెలుపల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్, నాయకులు శ్రీకాంత్, మల్లం విక్రమ్, కంపాని అశోక్ పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు

రాయపోల్‌లో దెబ్బతిన్న మొక్కజొన్న చేనును పరిశీలిస్తున్న అధికారులు

రాయపోల్, మార్చి 22: మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న మొక్కజొన్న, కూరగాయలు, వరి పంటలను వ్యవసాయాధికారులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టమాట, మిర్చితో పాటు పలు కూరగాయ, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు తెలిపారు. రాయపోల్‌లోనే 35 ఎకరాల మొక్కజొన్న వడగండ్లకు దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

ములుగు, మార్చి 22 : చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై విజయ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. ములుగులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థులకు చట్టాలు, మహిళల రక్షణకు షీటీమ్స్ విధులు, ర్యాగింగ్, ఈవిటీజింగ్, గుడ్ టచ్-బ్యాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పలత, షీటీమ్ సభ్యులు శ్రీరాములు, లావణ్య, మహేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి నీటిబొట్టునూ పొదుపుగా వాడుకోవాలి

మద్దూరు: రేబర్తిలో నీటి ప్రాముఖ్యతపై నినాదాలు చేస్తున్న గ్రామస్తులు



బెజ్జంకి: దాచారంలో ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు, విద్యార్థులు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 22: భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రతి నీటిబొట్టునూ పొదుపుగా వాడుకోవాలని మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ సూచించారు. శనివారం గ్రామంలో ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని పొదుపు చేసేందుకు ఇండ్ల వద్ద ఇంకుడు గుంతలు తవ్వుకోవాలన్నారు. నీటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

హుస్నాబాద్‌లో...

హుస్నాబాద్‌టౌన్, మార్చి 22: నీటిని సంరక్షించి భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వలస సుభాశ్ అన్నారు. హుస్నాబాద్ కేజీబీవీలో ప్రపంచ జలదినోత్సవాన్ని నెహ్రూ యువ కేంద్రం, సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక కస్తూరికాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలవికాస ఆధ్వర్యంలో ప్రపంచ జలదినోత్సవాన్ని నిర్వహించారు. కేజీబీవీ ప్రత్యేకాధికారిని మమత, ఉపాధ్యాయులు అరుణ, అనిత, రాజమణి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

బెజ్జంకి, మార్చి 22: మండలంలోని దాచారంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ నీటిదినోత్సవం సందర్భంగా నీటి పొదుపు ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఉపాధ్యాయులు, సంస్థ సభ్యులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తొగుట: మల్లన్నసాగర్ ప్రాజెక్టును పరిశీలించిన విద్యార్థులు

మల్లన్నసాగర్‌ను సందర్శించిన విద్యార్థులు

తొగుట,మార్చి 22: ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మల్లన్నసాగర్ ప్రాజెక్టును శనివారం చేర్యాల పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, సిద్దిపేట డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

బాలుడికి ఎల్వోసీ అందజేత

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 22: మద్దూరు మండలంలోని నర్సాయపల్లికి చెందిన మంతెన బాల్‌రెడ్డి మనుమడు నిమ్మ మన్విత్ వినికిడి సమస్యతో బాధపడుతున్నాడు. కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేస్తే బాలుడికి సమస్య తీరుతుందని వైద్యులు చెప్పారు. కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేయించే స్థోమత మన్విత్ కుటుంబానికి లేక సమస్యను మద్దూరు మాజీ ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సీఎంఆర్ఎఫ్ నుంచి రూ. 7లక్షల ఎల్వోసీని మంజూరు చేయించారు.

చెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి

మిరుదొడ్డి, మార్చి 22: చింత చెట్టుపై నుంచి పడి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని అల్వాలలో చోటు చేసుకుంది. బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మునిగల కనకయ్య (40) కుటుంబ సభ్యులతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన శ్రీరాములు అనే వ్యక్తి వద్ద మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. అదే పొలంలో చింతచెట్టుకు ఉన్న చింతపండును దులుపడానికి శనివారం చెట్టు ఎక్కాడు. దులుపుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

చిన్నారి మృతి

మిరుదొడ్డి, మార్చి 22: వేడినీళ్ల పడి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి చిన్నారి మృతిచెందిన సంఘటన మిరుదొడ్డి మండలం చెప్యాలలో చోటుచేసుకుంది. మిరుదొడ్డి ఎస్సై పరశురాములు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రవళి శ్రీశైలం దంపతులకు కూతురు హన్విక (రెండేండ్ల 11 నెలల చిన్నారి) ఉన్నది. ఫిబ్రవరి 17వ తేదీన తల్లి రవళి స్నానం చేయిస్తున్న క్రమంలో వేడినీళ్ల చిన్నారి ఒంటిపై పడటంలో తీవ్రగాయాలయ్యాయి. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం చిన్నారి మృతిచెందింది. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిందితుల రిమాండ్

సిద్దిపేట టౌన్,మార్చి 22: గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకొని శనివారం రిమాండ్‌కు తరలించారు. సిద్దిపేట ఎక్సైజ్ ప్రొహిబిషన్ సీఐ శ్రీనివాస్ వివరాల ప్రకారం.. రాజీవ్ రహదారి రంగధాంపల్లి నుంచి పొన్నాల శివారులో సిబ్బందితో ప్రత్యేక తనిఖీ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా బైక్‌పై వస్తున్న కడారి ప్రశాంత్, పుట్ల వికాస్‌ను తనిఖీ చేశామన్నారు. ఈ మేరకు వారి వద్ద నుంచి 786 గ్రాముల గ